క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..

జలదంకి: మండల నూతన తహసీల్దార్ హేమంత్‌కుమార్, ఎస్సై లతీపున్నీసాను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, వాకా మాధవరెడ్డి, సురె వెంకటశేషారెడ్డి, కోర్శిపాటి రామిరెడ్డి, దండా అనిల్‌కుమార్‌రెడ్డి, వాకా శ్రీనివాసులరెడ్డి, పులిమి మాల్యాద్రిరెడ్డి, రమేష్‌రెడ్డి, రాఘవేంద్ర, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

913 పొగాకు బేళ్ల విక్రయం

మర్రిపాడు: డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం 913 పొగాకు బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి జీ రాజశేఖర్ తెలిపారు. వేలానికి 1279 బేళ్లు రాగా, 366 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించినట్లు తెలిపారు. వేలంలో కిలో పొగాకు గరిష్టంగా రూ.358, కనిష్టంగా రూ.185, సగటున రూ.269.57 ధర లభించిందని వివరించారు.

స్వీపర్ల వినతి

సోమశిల: అనంతసాగరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్వీపర్లకు జీతాలు ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి అన్వర్ బాషా కోరారు. ఈ మేరకు స్వీపర్లతో కలిసి మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ–2 ప్రభాకర్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. స్వీపర్ల నాయకులు తిరుపతమ్మ, అమ్ములమ్మ, ఆదెమ్మ, పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



మర్రిపాడు: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బూదవాడకు చెందిన శనివారపు శ్రీనివాసులరెడ్డి, రాజుపాళెం వెంకటేష్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

బైక్‌ను ఢీకొన్న కంటైనర్

- చెలరేగిన మంటలు
- దగ్ధమైన కంటైనర్‌లోని పార్శిళ్లు



కావలి: కొరియర్ పార్శిళ్లతో బెంగళూరు నుంచి విజయవాడకు వెళ్తున్న ఓ కంటైనర్ రుద్రకోట వద్ద సోమవారం ముందు వెళ్తున్న బైక్‌ను తప్పించబోయి అదుపుతప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న కొడవలూరు మండలం పెమ్మారెడ్డిపాళెం గ్రామానికి చెందిన కొడవకంటి సాల్మాన్, కేజియా దంపతులు, వారి పిల్లలు శాశ్వత, పీబే, ఇర్మియా గాయపడ్డారు. కాగా కంటైనర్‌లో మంటలు చెలరేగి కొరియర్ పార్శిళ్లు దగ్ధమయ్యాయి. బైక్ కూడా దగ్ధమైంది. కావలి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కావలి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంట్లో చోరీ

కావలి: ఆస్పత్రికి వెళ్లొచ్చేలోగా ఇంట్లో దొంగలు పడి బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన కావలిలోని బుడంగుంట ఎస్సీ కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు..బుడంగుంట ఎస్సీకాలనీకి చెందిన గుండాబత్తిన ప్రసాద్ తన భార్యకు ఆరోగ్యం బాగాలేకపోవడంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు చేయించుకుని ఇంటికి తిరిగి వచ్చి చూడగా తలుపు పగులగొట్టి ఉంది. బీరువాలోని బంగారు ఉంగరం, చెవి కమ్మలు, వెండి పట్టీలు, తదితర వస్తువులు కనిపించలేదు. దీంతో కావలి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఘనంగా ఎల్‌ఐసీ బీమా వారోత్సవాలు



ఆత్మకూరు: పట్టణంలోని ఎల్‌ఐసీ కార్యాలయంలో 68వ బీమా వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ జీవితాలకు బీమా చేయించుకోవాలన్నారు. ఎల్‌ఐసీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మోహన్‌కుమార్ మాట్లాడుతూ ఎల్‌ఐసీ ఎందరో జీవితాల్లో ఇబ్బందికర పరిస్థితుల్లో వెలుగులు నింపిందన్నారు. అసిస్టెంట్ మేనేజరు నాయక్, ఏఓలు సునీత, శ్రీనివాసులు, నాగరాజ, మహేశ్వర్ రెడ్డి, రమేష్, రమాదేవి, శీనయ్య, మునీశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

యువత రక్తదానం

కలిగిరి/ఉదయగిరి: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయగిరి, కలిగిరి, వింజమూరులో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాలు నిర్వహించారు. కలిగిరిలో ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని రక్తదాతలను అభినందించారు.



ఏఎస్‌పేట: హసనాపురంలో అన్నదానం



ఉదయగిరి: నివాళులర్పిస్తున్న రాజగోపాల్‌రెడ్డి



ఉదయగిరిలో రోగులకు పండ్లు పంపిణీ



కలిగిరిలో అన్నదానం చేస్తున్న నాయకులు



జలదంకిలో అన్నదానం చేస్తున్న నాయకులు

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

- మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

మర్రిపాడు: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తన సంక్షేమ పాలనతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని బ్రాహ్మణపల్లిలోని వైఎస్సార్ విగ్రహానికి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సంక్షేమ, అభివృద్ధి పాలనను స్మరించుకున్నారు. అలాగే మర్రిపాడులోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల యువత అధ్యక్షుడు చంద్ర నారాయణస్వామి, రైతు సంఘ జాయింట్ సెక్రటరి గంగినేని రవీంద్రబాబు, కే కొండారెడ్డి, ఓబుల్‌రెడ్డి, బొర్రా విష్ణువర్ధన్‌రెడ్డి, రవి, చిరంజీవి, సురేష్, కత్తి, పద్మారావు, ఓబులేసు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని 9వ వార్డు పరిధిలోని నాగేంద్రపురం, 20వ వార్డు పరిధిలో క్రిస్టియన్‌పేట, హిల్‌రోడ్డు, టెంకాయతోపులోని వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, ఎస్ ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు పీ పెంచలయ్య, మహబూబ్‌బాషా, మొలబంటి రాజశేఖర్, రిజ్వాన్, కేతా రవి, నందవరం ప్రతాప్, బాల అంకయ్య, వెంగళరెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, జమ్రు, జయపాల్ రెడ్డి, చెన్నకేశవులు, పుల్లయ్య, వేణు, రామచంద్ర, శివ, సుబ్బు, నందవరం ప్రసాద్, ఆర్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని నువ్వూరుపాడు, మహిమలూరు, బోయలచిరివెళ్ల, గొల్లపల్లి గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నువ్వూరుపాడులో నాయకులు గడ్డం శ్రీనివాసులురెడ్డి, జొగ్గల హనుమాన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఇంద్ర, రమణారెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంగం: స్థానిక నాలుగు రోడ్ల కూడలి సెంటర్‌తో పాటు ఎంజీఆర్ సంగం బ్యారేజ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎంపీటీసీ ముడి మల్లికార్జునరెడ్డి, సుబ్బారెడ్డి దగుమాటి మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సూరి మదన్‌మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దేవసహాయం, కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, నాయకులు కరిముల్లా, ఫణికుమార్‌రెడ్డి, మల్లి, యువజన విభాగ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, శంకరయ్య, బాబు, మాధవ్ తదితరులు ఉన్నారు.

అనుమసముద్రంపేట: స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. హసనాపురం కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి రాజవోలు సొసైటీ చైర్మన్ కళ్లూరు ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు.

చేజర్ల: స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, వైస్‌ఎంపీపీ వేలూరు తిరుపతినాయుడు, కోఆప్షన్ సభ్యుడు షేక్ బషీర్, నాయకులు మాలకొండారెడ్డి, చిరంజీవి రెడ్డి, వెంకటరెడ్డి ,ఏ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మర్రిపాడు: బ్రాహ్మణపల్లిలో వైఎస్సార్‌కు నివాళులు అర్పించిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి

సోమశిల: అనంతసాగరంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ శోభ, వైస్ ఎంపీపీ అల్లంపాటి సుధాకర్‌రెడ్డి, కాలువ నరసింహులు, బట్రెడ్డి నాగేంద్ర పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

ఉదయగిరి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తన సంక్షేమ పాలనతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని బెంగళూరులోని తన నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి మేకపాటి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సంక్షేమాభివృద్ధి పాలనను స్మరించుకున్నారు. నాయకులు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, కృష్ణ, జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- జెడ్పీటీసీ మోది రామాంజనేయు ఆధ్వర్యంలో ఉదయగిరిలోని ట్యాంక్‌బండ్‌పై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సామాజిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీ ఓబులరెడ్డి, నాయకులు ముర్తుజా, గడియాల్సి యస్థాని, అక్కులరెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, ఉప్పటూరి హరి, తదితరులు ఉన్నారు.



ఆత్మకూరు: మున్సిపల్ బస్టాండ్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

- వింజమూరులోని పంచాయతీ కార్యాలయ సెంటర్, బంగ్లా సెంటర్, యర్రబల్లిపాళెంలోని వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, నాయకులు రేవునూరి శ్రీనివాసరెడ్డి, మద్దూరి బాబు, ఎం విజయరెడ్డి, గణపం విజయ్, రొడ్డా కొండయ్య, కే నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. సర్పంచ్ రాగి దివ్య, ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు బొర్రా మస్తాన్‌రెడ్డి, ములకా శ్రీనివాసులురెడ్డి, నాయకులు హజరత్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మోహన్, మనోహర్, శ్రీనివాసులు, ఖాజామెయినుద్దీన్, వేమనారాయణ, బాబి, మాల్యాద్రి, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: మండలంలోని 19 పంచాయతీల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కొండాపురంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర, గుడవళ్లూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులరెడ్డి, కొమ్మిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య, గొట్టిగుండాల, గరిమెనపెంటలో స్థానిక నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. నాయకులు యరజాల మాల్యాద్రి, మాజీ సర్పంచ్ షేక్ ఖాజా రహ్మతుల్లా, కమలాకర్, మర్రిగుంట సర్పంచ్ గోపి, కోరెడ్డి లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం: మండలంలోని అన్ని పంచాయతీల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు. నాయకులు పాణెం రమణయ్య, గాజులపల్లి రామ్మోహన్‌రెడ్డి, అయ్యవారిపల్లి, సింగారెడ్డిపల్లి సర్పంచ్‌లు దుర్గాప్రసాద్, సంపూర్ణ, మాజీ సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాలు, పాణెం చంద్రమౌళి, ధనార్జన్, గుండ్లపల్లి తిరుపాలు, సుధీర్, సతీష్, దంతిక జయపాల్, పిచ్చయ్య, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

జలదంకి: జలదంకిలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు వాకా మాధవరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, నాయకులు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, ఎస్వీ శేషారెడ్డి, కోర్శిపాటి రామిరెడ్డి, గుమ్మడి రమేష్, దండా అనీల్ కుమార్‌రెడ్డి, వాకా శ్రీనివాసులరెడ్డి, పులిమి మాల్యాద్రిరెడ్డి, దేవరపల్లి మధుసూదన్‌రెడ్డి, రామాల రమేష్ రెడ్డి, విబిత్‌కుమార్, శేఖర్, ఒంగోలు రాఘవేంద్ర, నేలపాటి మహేంద్ర, ఉమామహేశ్వరరావు, అబ్దుల్లా, రామయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బ్రాహ్మణక్రాకలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు. నాయకులు వేలమూరి శ్రీధర్‌రెడ్డి, వంటేరు గోవర్ధన్‌రెడ్డి, చేజర్ల హరిబాబురెడ్డి, ద్రోణాదుల కృష్ణారెడ్డి, వేలమూరి కృష్ణచైతన్యరెడ్డి, దేవరపల్లి శివారెడ్డి, రామాల కొండారెడ్డి, వేలమూరి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎం శ్రీనివాసులు, ఆవులయ్య, యర్రా ఓబయ్య, చెన్నకేశవులు, కొండయ్య, బంగారు బాబు, నాగరాజు, నాగయ్య,రమేష్ పాల్గొన్నారు.



వింజమూరులో..



చేజర్లలో..



సోమశిల: అనంతసాగరంలో..



సంగంలో..



సీతారామపురంలో ..



ఆత్మకూరు మండలం నువ్వూరుపాడులో..



కొండాపురం: కొమ్మిలో..



వరికుంటపాడులో..

సంక్షేమ ప్రదాత వైఎస్సార్



బిట్రగుంట: బోగోలులో..



అల్లూరులో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి



కావలి: వైఎస్సార్‌కు నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

కావలి: దివంగత సీఎం వైఎస్సార్ సంక్షేమ పాలనతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కావలి ఎంపీపీ కొండమ్మ, జెడ్పీటీసీ జంపాని రాఘవులు తదితరులు మాట్లాడుతూ వైఎస్సార్ సంక్షేమ, అభివృద్ధి పాలనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుందుర్తి కామయ్య, మండలి కృష్ణారావు, సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, కొమారి రాజు, అక్కిలిగుంట మాల్యాద్రి, మందా శ్రీనివాసులు, నాగేశ్వరమ్మ, కలవకూరు శ్రీనివాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పార్టీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, స్థానిక సంస్థల ప్రతినిధులు నివాళులర్పించారు. అనంతరం బోగోలు ప్రధాన కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి పేదలకు భారీ స్థాయిలో అన్నదానం చేశారు. ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, నాయకులు పర్రి అంకులయ్య, తుమ్మల రమణయ్య నాయుడు, సర్పంచ్‌లు ఉప్పాల మాచర్ల, కొత్త ప్రభాకర్ రెడ్డి, బండ్ల సురేష్, శ్రీరాం గోపాల్, కనిగంటి సృజన, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు: స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పూలమాలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. జెడ్పీటీసీ వేణమ్మ, నాయకులు దండా కృష్ణా రెడ్డి, బాలకృష్ణంరాజు, నీలం సాయికుమార్, బీద రమేష్, గోర్ల రాజేష్, సుధీర్‌రెడ్డి, దైవాదీనం, ఉస్మాన్, తాండ్ర మల్లి, మధు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- రోడ్లపై పేరుకుపోయిన చెత్త
- పూడికతో నిండిన డ్రైనేజీలు
- వర్షం పడితే పొంగుతున్న మురుగు
- పట్టించుకోని అధికారులు
- ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు
- భయాందోళనల్లో ప్రజలు

అల్లూరు: నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పడకేసింది. వీధుల్లో ఎక్కడ చూసిన చెత్త పేరుకుపోయి దర్శనమిస్తోంది. చెత్తను తొలగించేనాథులే లేకపోవడంతో కుళ్లిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. డ్రైనేజీలు పూడికతో నిండి మురుగు ముందుకు కదలడం లేదు. వర్షం పడితే మురుగు పొంగి రోడ్లపై ప్రవహిస్తోంది. మరోవైపు దోమలు విజృంభిస్తున్నాయి. పారిశుధ్య లోపంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నా నగర పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎక్కడ చెత్త అక్కడే

నగర పంచాయతీ పరిధిలో 18 వార్డులు ఉండగా, సుమారు 27వేల మందికిపైగా జనాభా నివసిస్తున్నారు. నగర పంచాయతీకి నిత్యం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం వస్తుంటారు. నగర పంచాయతీ పరిధిలోని ఇళ్లు , హోటళ్లు, కూరగాయలు, కిరాణా, పండ్లు, తినుబండారాల షాపులు, తదితరాల ద్వారా నిత్యం మూడు టన్నుల వరకు వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. గతంలో మేజర్ పంచాయతీగా ఉన్న అల్లూరును నగర పంచాయతీగా మార్చారు. అందుకనుగుణంగా పారిశుధ్య నిర్వహణకు నిధులు మంజూరవుతున్నా పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపట్టడంలో నగర పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొద్ది మంది పారిశుధ్య కార్మికులతో మెయిన రోడ్లలోనే పారిశుధ్య పనులు చేపడుతూ మిగిలిన ప్రాంతాల వైపు దృష్టి సారించడం లేదు. నగర పంచాయతీ పరిధిలో 18 గిరిజన కాలనీలు, 4 ఎస్సీ కాలనీలు ఉన్నాయి. ఆయా కాలనీల్లో పారిశుధ్య నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారు. దీంతో వీధుల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. డ్రైనేజీలు పూడికతో నిండినా తొలగించడం లేదు. మురుగు నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయి. మరోవైపు పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కరెంటాఫీస్ వీధిలో పేరుకుపోయిన చెత్త



మేదర వీధిలో దుర్గంధం వెదజల్లుతున్న చెత్త

కార్మికులకు సౌకర్యాలు కరువు

నగర పంచాయతీ పరిధిలో 28 మంది కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నారు. వారికి పారిశుధ్య నిర్వహణకు సంబంధించి సరైన సౌకర్యాలు కల్పించడం లేదు. సరైన పరికరాలను అందజేయడం లేదు. వేతనాలు సైతం సక్రమంగా చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పారిశుధ్య పనులపై కార్మికులు తగిన శ్రద్ధ చూపలేకపోతున్నారు.

ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్య లోపంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దాదాపు ఐదు నెలల నుంచి డ్రైనేజీల్లో బ్లీచింగ్, దోమల నివారణకు ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు. ఈ కారణంగా దోమలు విజృంభిస్తూ విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఇప్పటికే చవటపాళెం, గాలిదిబ్బల ప్రాంతాల్లో రెండు డెంగీ కేసులు సైతం నమోదయ్యాయి. విషజ్వరాలతో పలువురు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అయినా నగర పంచాయతీ అధికారులు పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



గాంధీ కాలనీలో ఇళ్ల మధ్యన మురుగు నిల్వ



వినాయకనగర్‌లో చెత్తతో నిండిన డ్రైనేజీ

అధికారులు పట్టించుకోవడం లేదు



నగర పంచాయతీ పరిధిలోని వినాయకనగర్, కాలువకట్ట కాలనీల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. రోడ్లపై చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. డ్రైనేజీలు పూడికతో నిండి మురుగు నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయి. పారిశుధ్య లోపంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని నగర పంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదు.

–నిమ్మల భాస్కర్, అల్లూరు

పారిశుధ్యాన్ని గాలి కొదిలేశారు



నగర పంచాయతీ పరిధిలోని కాలనీల్లో పారిశుధ్య నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. అల్లూరు పంచాయతీకి కూతవేటు దూరంలో ఉన్న ఆర్డీఆర్ కాలనీలో వీధుల్లో, డ్రైనేజీల్లో చెత్త, పూడికను తొలగించే నాథులే కరువయ్యారు. పలుమార్లు నగర పంచాయతీ అధికారులకు పారిశుధ్య సమస్యను విన్నవించినా స్పందించలేదు. కాలనీలంటే అధికారులకు చిన్నచూపుగా ఉంది. పన్నులు కట్టేందుకు మాత్రమే నోటీసులు పంపుతున్నారు. సమస్యలను మాత్రం గాలికొదిలేస్తున్నారు.

–సోలా ఉమామహేష్, అల్లూరు

శ్రీకృష్ణుడి గ్రామోత్సవం

ఆత్మకూరురూరల్: త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బట్టేపాడులో నిర్వహిస్తున్న కృష్ణాష్టమి వేడుకలు సోమవారంతో ముగిశాయి. చివరిరోజు శ్రీకృష్ణుడి గ్రామోత్సవం నిర్వహించారు. నిర్వాహకులు నరసారెడ్డి, పెంచల నరసయ్య , వెంకటేశ్వర్లు, పెంచలరెడ్డి, హరికృష్ణ, ప్రసాద్, కార్తీక్ పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

ఆత్మకూరు: పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో ఐసీడీఎంఏ ఆధ్వర్యంలో నృత్య పోటీలను సోమవారం నిర్వహించారు. శ్రీభారతి సంగీత విద్యాలయం విద్యార్థులు ప్రదర్శించిన రావణాకృత శివతాండవ నృత్యం ప్రేక్షకులను అలరించింది. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, షీల్డ్‌లు అందజేశారు. సంగీత విద్యాలయం నిర్వాహకులు అపర్ణాచక్రవర్తి, నాట్య గురువు ఆనంద్, డాక్టర్ హారిక, సంస్థ నిర్వాహకులు చంద్రశేఖర్, హరికృష్ణ, కళ్యాణ్, సంధ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నోషనల్ ఖాతాలు సరిదిద్దాలని వినతి

ఉదయగిరి: వ్యవసాయ భూములకు సంబంధించిన నోషనల్ ఖాతాలను సరిదిద్దాలని పలువురు రైతులు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో తహసీల్దార్ ఎం సుభద్రకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం నాయకుడు కాకు వెంకటయ్య మాట్లాడుతూ రైతుల 1బీ ఖాతాల్లో సర్వేనంబర్లు లేకపోవడం వల్ల బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్నారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా ప్రభుత్వం పెట్టుబడి సాయం అందజేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.